W W W.EPAPER.MAHADAILY.COM

ANN తెలుగు

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

15-11-2025

## బీహార్ బీజేపీదే

బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘన విజయం సాధించడంతో ఖమ్మం నగరంలో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జడ్పీ సెంటర్ వద్ద గుమికూడి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు.




02



10

## కవిత పర్యటన

- జాగృతి జనంబాట పేరుతో ప్రజల వద్దకు
- తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి నవీన్
- జాగృతి జనంబాట పోస్టర్ ఆవిష్కరణ

ఈ నెల 17, 18 తేదీల్లో ఖమ్మం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన ఉంటుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పేర్కొన్నారు.



04

## ఆయిల్ పామ్ సాగుతో లాభాల పంట

ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట పండుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.



06

## డ్రగ్స్ జోలికి పోకండి

మత్తు పదార్థాల జోలికి పోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబానికి భరోసాగా నిలవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు "చైతన్యం- డ్రగ్స్ పై" యుద్ధం పేరుతో అనేక అవగా హనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు.



10

# సడన్ రైడ్స్..!

## వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ దాడులు

- డాక్యుమెంట్లు, ఫోన్ పేలు క్షుణ్ణంగా తనిఖీలు
- డాక్యుమెంట్ రైటర్ల ఆఫీసుల్లో అక్రమాల వేట
- ఫోన్లు, నగదు స్వాధీనం

### లంచం అడిగితే ఫిర్యాదు చేయండి

ప్రభుత్వ ఉద్యోగులు డబ్బు, వస్తువులు లేదా సేవల రూపంలో లంచం కోరితే వెంటనే నంబర్ 1064 కు ఫోన్ చేయాలని ఏసీబీ విజ్ఞప్తి చేసింది. ఈ నంబరు 24 గంటలు పనిచేస్తుందని అధికారులున్నారు. ఏసీబీ దాడులు పూర్తయిన తర్వాత పూర్తి వివరాలను అధికారికంగా ప్రకటించనున్నట్లు తెలిపారు.

### ఏసీబీ దాడులతో వైరాలో అలజడి

ఈ ఆకస్మిక దాడుల కారణంగా వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో, ముఖ్యంగా డాక్యుమెంట్ రైటర్లలో తీవ్ర ఆందోళన నెలకొంది. అక్రమాలు వెలుగులోకి వచ్చే భయంతో పలు మంది డాక్యుమెంట్ రైటర్లు ఇబ్బందికర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు సమాచారం.

వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలు, అక్రమ చెలామణీలపై పలువురు చేసిన ఫిర్యాదులు ఈ దాడులకు కారణమయ్యాయి. ఏసీబీ డీజీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దాడులను జరిపి పలు కీలక ఆధారాలను స్వాధీనం చేసుకుంది. వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఏసీబీ బృందం ముందుగా ఆ కార్యాలయానికి అనుసంధానంగా పని చేస్తున్న డాక్యుమెంట్ రైటర్ల కేంద్రాలపై దాడులు ప్రారంభించింది. ప్రతి డాక్యుమెంట్ రైటర్ ఆఫీసులో రికార్డులు, డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్ కు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి, అనుమానాస్పద అంశాలను నమోదు చేసింది.

ఖమ్మం , మహా

## భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, మహా:** రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారు. రెవిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా , రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ద ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు. గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ  కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు.  పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.

# బీహార్ బీజేపిదే

## ఖమ్మంలో కమలనాథుల సంబరాలు!

### కేంద్ర పథకాలే విజయానికి కీలకం

### బిజెపి రాష్ట్ర కోశాధికారి వాసుదేవరావు, జిల్లా అధ్యక్షులు కోటేశ్వరరావు





**ఖమ్మం, మహా:** బీహార్ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఘన విజయం సాధించడంతో ఖమ్మం నగరంలో శుక్రవారం పండుగ వాతావరణం నెలకొంది. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జడ్పీ సెంటర్ వద్ద గుమికూడి విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఉద్వేగభరిత హర్షధ్వానాలు, బాణాసంచా పేలుళ్లతో సందడి చేస్తూ కమలనాథులు తమ ఆనందాన్ని పంచుకున్నారు.
జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో నగరంలోని జడ్పీ సెంటర్ వద్ద కార్యకర్తలు భారీ సంఖ్యలో చేరి ఈ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో యువకులు, మహిళలు, పార్టీ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా పేల్చుతూ తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు. బీహార్ ఎన్నికల ఫలితాలు ఖమ్మం జిల్లా కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపాయని, ఈ స్ఫూర్తితో స్థానిక స్థాయిలో పార్టీ మరింత బలపడుతుందని నాయకులు అభిప్రాయపడ్డారు.
ఈ సందర్భంగా రాష్ట్ర పార్టీ కోశాధికారి దేవకీ వాసుదేవరావు మాట్లాడుతూ, దేశ ప్రజలు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చెప్పే తప్పుడు నినాదాలను నమ్మడం లేదని స్పష్టం చేశారు. ఓటు దోపిడీ అంటూ చేసే అబద్ధపు ప్రచారాలు, భయపెట్టే వ్యాఖ్యలు ఎక్కడా పనిచేయడం లేదని అన్నారు. అభివృద్ధిని చూసిన ప్రజలు నిలకడగా భారతీయ జనతా పార్టీకి మద్దతు ఇస్తున్నారని, బీహార్ ఫలితాలు మరోసారి ప్రజల నిర్ణయం ఏ దిశగా ఉందో స్పష్టం చేశాయని ఆయన వ్యాఖ్యానించారు. దేశంలోని ప్రతి ఎన్నికలోనూ పార్టీ బలం పెరుగుతూనే ఉందని, గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల దాకా ప్రజల్లో బీజేపీ పట్ల సానుకూల స్పందన స్పష్టమవుతోందని తెలిపారు. బీజేపీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, బీహార్ రాష్ట్ర ప్రజలు ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోన్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, మౌలిక వసతుల అభివృద్ధి పై పూర్తి నమ్మకం ఉంచారని పేర్కొన్నారు. ఉజ్జ్వల, జనధన్, ఆయుష్మాన్, స్వచ్ఛ భారత్, పీఎం గ్రామసడక్ వంటి పథకాల ద్వారా సామాన్య ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడటమే ఈ గొప్ప విజయానికి కారణమని ఆయన అన్నారు. అభివృద్ధి దిశగా తీసుకుంటున్న నిర్ణయాలు, పారదర్శక పాలన, సమర్థవంతమైన అమలు వ్యవస్థ కారణంగానే ప్రజలు భారతీయ జనతా పార్టీని వరుసగా ఆశీర్వదిస్తున్నారని కార్యకర్తలు పేర్కొన్నారు. ఈ విజయోత్సవ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి గుత్తా వెంకటేశ్వర్ రావు, ఉపాధ్యక్షులు బండారు నరేష్, రవి రాథోడ్, కార్యదర్శులు రజిని రెడ్డి, మంద సరస్వతి, డోకుపర్తి రవీందర్, సురేష్, బోయినపల్లి రవి గౌడ్, బోయినపల్లి చంద్రశేఖర్, మణి, కొణతం లక్ష్మీనారాయణ, పమ్మి అనిత, గడిల నరేష్, గుత్తా వంశి, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.





## పొలం బాట పట్టిన  మంత్రి తుమ్మల





**ఖమ్మం,మహా:** పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంత్రి రఘునాధపాలెం మండలంలో శుక్రవారం పర్యటన సందర్భంగా మార్గమధ్యలో రజబ్ అలీ నగర్ గ్రామం లోని పొలాలను సందర్శించారు. బాణోత్ వీరన్న- విజయ లకు చెందిన పొలం వద్దకు వెళ్లి, ఏ పంట వేస్తున్నది, గతంలో ఎంత దిగుబడి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. పత్తి, మొక్కజొన్నల పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు మంత్రి తుమ్మల శంఖుస్థాపనలు



**ఖమ్మం,మహా:** రఘునాధపాలెం మండలంలో పర్యటించి శుక్రవారం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంఖుస్థాపనలు చేశారు. మంత్రి ఈ సందర్భంగా మండలంలోని ఈర్లపూడి గ్రామం ఎస్సి కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు, పంగిడి గ్రామం ఎస్సి కాలనీలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి, గ్రామస్థులతో గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై ఆరాతీశారు. ఇండ్లపై వెళుతున్న విద్యుత్ తీగల తరలింపు పై కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇంకనూ ఎన్ని ఎక్స్టెన్షన్ స్తంభాలు అవసరముంది నివేదిక సమర్పించాలన్నారు.

## తుమ్మలచిలక స్కూల్ లో బాలల దినోత్సవం



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం ఎంపీపీ ఎస్ తుమ్మల చిలక స్కూల్ లో ఘనంగా నవంబర్ 14 బాలల దినోత్సవం జరుపుకున్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి స్కూల్ హెచ్ఎం బి. ఫుల్ సింగ్ మాట్లాడుతూ... నవంబర్ 14న ఆనాటి ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ బాలల దినోత్సవం ప్రకటించారు విద్య అనేది పిల్లలకు వారి ప్రథమ హక్కు విద్య ఉంటేనే సమాజంలో గౌరవం లేకుంటే చెడు వ్యసనాలకు అలవాటు పడి యువత పెడదారిన పడుతున్న రోజుల్లో విద్య అనేది జీవితంలో సరైన మార్గాన్ని సూచిస్తుంది అని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుభద్ర ఏపీపీఎస్సీ చైర్మన్ ఉమా మహేశ్వరి విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్
- ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం, మహా:** ప్రమాదాల నియంత్రణకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్, ఖమ్మం నగర పరిధిలో ఆర్ అండ్ బీ, మున్సిపల్ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం నగరంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న 20 బ్లాక్ స్పాట్స్ లు గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ కు రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. రోడ్లపై లైన్ మార్కింగ్ ఉండేలా చూడాలని, లైన్ మార్కింగ్ వినియోగం వల్ల ట్రాఫిక్ సమస్య తగ్గుతుందని దీనిపై విస్తృత ప్రచారం కల్పించాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై గో స్లో వైట్ పేయింట్ వేయాలని అన్నారు. ఐరాడ్ (ఇంటిగ్రేటెడ్ రోడ్డు ఆక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్) వంటివి పరిశీలించి ప్రమాదాల నియంత్రణకు కార్యాచరణ సిద్ధం చేయాలని అన్నారు. బ్లాక్ స్పాట్స్ వద్ద ప్రమాదాల నియంత్రణకు పటిష్ట కార్యాచరణ వెంటనే సిద్ధం చేసి, నెల రోజులలో మార్పు చూపించాలని అన్నారు. నగర పరిధిలో నూతన రోడ్లు వేసే సమయంలో ఖచ్చితంగా డ్రైయిన్ కూడా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రోడ్డుపై దుమ్ము అధికంగా ఉండటం వల్ల గాలి నాణ్యత కూడా తగ్గుతుందని అన్నారు. ఖమ్మం బైపాస్ రోడ్ దానవాయిగూడెం నుండి రామన్నపేట ఆర్ అండ్ బీ రోడ్డు నూతనంగా ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో దానవాయిగూడెంలో టి.జి.ఎస్.డబ్ల్యూ.ఆర్. పాఠశాల, జూనియర్ కళాశాల (బాలికలు) మరమ్మత్తు పనులకు సంబంధించి పిల్లలకు ఇచ్చిన మాట మేరకు మంత్రివర్యులు 3 కోట్ల 80 లక్షల కేటాయించడం జరిగిందని, అట్టి నిధులతో కాంపౌండ్ వాల్, ల్యాండ్ ఫిల్లింగ్, జనరేటర్ ఏర్పాటు, స్పోర్ట్స్ ఇన్ ఫ్రా (వాలీ బాల్ కోర్టు) కల్పనకు ప్రణాళిక సిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థినులకు అవసరమైన వసతులు ఉండేలా భవనంలో మరమ్మత్తు పనులు చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, ఇఇ పవార్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, విద్యాశాఖ ఇఇ బుగ్గయ్య, మునిసిపల్ డిఇ ధరణి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచిలో బీజేపీ సంబరాలు



**కూసుమంచి, మహా:** బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి సాధించిన విజయాన్ని పురస్కరించుకుని కూసుమంచి మండల కేంద్రంలో బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం విజయోత్సవ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ తెలంగాణ రాష్ట్ర కోశాధికారి దేవకి వాసుదేవ రావు హాజరై స్థానిక నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాకాయలు పేల్చి విజయాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన మాట్లాడుతూ "బీహార్‌లో ఎన్డీఏ సాధించిన స్పష్టమైన మెజారిటీ దేశ ప్రజలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వానికి, మంచి పాలనకు, అభివృద్ధికి ఇచ్చిన బలమైన విశ్వాసమని అన్నారు. ఇది ప్రజాస్వామ్య విజయోత్సవమని కొనియాడారు. దేశం కోరుకునే స్థిరత్వం, సుస్థిర అభివృద్ధి, శాంతి–భద్రతా పరిరక్షణ దిశలో ఎన్డీఏ ప్రభుత్వం ముందుకు సాగుతున్నదని, ప్రజలు మరోసారి స్పష్టంగా తెలిపారు" అన్నారు. అలాగే ఈ విజయోత్సవాలు కేవలం బీహార్ ప్రజల తీర్పు మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా బీజేపీ పట్ల పెరుగుతున్న ప్రజా మద్దతుకు నిదర్శనమని పేర్కొంటూ, పార్టీ కార్యకర్తల అంకితభావం, కృషి, నిబద్ధతను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ గడ్డం వెంకటేశ్వర్లు,మండల ప్రధానకార్యదర్శి మహేందర్ నాయక్, సోమనపల్లి వెంకన్న, గుండా ఉపేందర్ రెడ్డి, చెరుకుపల్లి గోవర్ధన్, జట్టు శీను, కీర్తి ప్రభాకర్, లింగంపల్లి కృష్ణ, మంద రాజశేఖర్, కోడి వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## 18న నాయి బ్రాహ్మణుల వనమహోత్సవం



**ఖమ్మం సిటీ , మహా:** ఆత్మీయత, అనురాగాలకు వేదికగా ఈనెల 18న మంగళవారం ఖమ్మం నగరం గొల్లగూడెం రోడ్డులో గల చెరుకూరి వారి మామిడితోటలో నాయి బ్రాహ్మణుల కార్తీకమాస వనసమారాధన కార్యక్రమాన్ని ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయి బ్రాహ్మణులు కుటుంబ సమేతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఐక్యవేదిక ఖమ్మం నగర అధ్యక్షులు యలమందల జగదీష్ నాయి, ఉద్యోగ సంఘ నాయకులు దేవరకొండ సైదులు నాయి, మాజి మార్కెట్ వైస్ చైర్మన్ కొలిపాక బాబురావు పిలుపునిచ్చారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శుక్రవారం జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఆధ్యాత్మికత, ఆహ్లాదం, ఐక్యమత్యమే లక్ష్యంగా నవంబర్ 18న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని నాయి బ్రాహ్మణులందరూ ఒక కుటుంబంగా ఒక దగ్గరకు రావడం గొప్ప ప్రతి ఒక్కరూ బాధ్యతగా కృషి చేయాలి అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో ఉద్యోగ సంఘ నాయకులు జిడుగు వెంకటరామకృష్ణ, జిల్లా నాయకులు నంద్యాల నరసింహారావు, రావులపాటి శ్రీనివాస్, సంఘం గౌరవ సలహాదారులు సూత్రాల శ్రీనివాసరావు నాయి, దోమకొండ నాగేశ్వరరావు నాయి, వర్కింగ్ ప్రెసిడెంట్ లు తుపాకుల కృష్ణ నాయి, శ్రీరాముల సైదులు నాయి, శ్రీపతి రామనాథం నాయి, కొలిపాక రాఘవేంద్రరావు నాయి, సహాయ కార్యదర్శి సురభి సందీప్ నాయి, కోశాధికారి అద్దంకి పాపారావు నాయి, ప్రచార కార్యదర్శి చిట్యాల సైదాబాబు నాయి, స్టీరింగ్ కమిటీ సభ్యులు గరిడేపల్లి నవీన్ నాయి పాల్గొన్నారు.

## ఎక్సలెంట్ హైస్కూల్‌లో.. ఘనంగా బాలల దినోత్సవం

### ఆట-పాటలతో చిన్నారుల సందడి..




**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు సి–టైప్ ఏరియాలోని ఎక్సలెంట్ స్టార్ హైస్కూల్‌లో గురువారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు సిఐ నాగబాబు, మండల విద్యాధికారి స్వర్ణ జ్యోతి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. వేడుకల్లో భాగంగా పాఠశాలలో నిర్వహించిన ఆటపాట కార్యక్రమాల్లో విద్యార్థులు సందడి చేశారు. ఈ పోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులను అందజేశారు.

### ఉన్నత ఆశయాలతో ముందుకు సాగాలి: సీఐ నాగబాబు..

విద్యార్థులు ఉన్నత ఆశయాలతో ముందుకు సాగి, నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించాలని మణుగూరు సిఐ నాగబాబు సూచించారు. వేడుకల సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే మంచి అలవాట్లు పెంపొందించుకుంటే భవిష్యత్తు బంగారు భవిష్యత్తుగా మారుతుందన్నారు.

### క్రమశిక్షణే విజయమార్గం: ఎంఈఓ స్వర్ణ జ్యోతి..

విద్యార్థులు క్రమశిక్షణ, ఆసక్తి, కష్టపడి చదివే అలవాటుతో ఏ రంగంలోనైనా మంచి గుర్తింపు పొందగలరని మణుగూరు ఎంఈఓ స్వర్ణ జ్యోతి తెలిపారు. వేడుకల సందర్భంగా ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయులు ఇచ్చే బోధనను వినియోగించుకుని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

### మా విద్యార్థులు ప్రపంచవ్యాప్తంగా స్థిరపడ్డారు: యూసఫ్ షరీఫ్..

తమ పాఠశాలలో చదువుకున్న పలువురు విద్యార్థులు దేశ–విదేశాల్లో వివిధ రంగాల్లో ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని పాఠశాల డైరెక్టర్ యూసఫ్ షరీఫ్ తెలిపారు. బాలల దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడారు. మా విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో ప్రతిష్టాత్మకంగా సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకు న్నాయి. విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, పాటలు, నృత్యాలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. కార్యక్రమంలో ఖాదర్ గారు, యాకుబ్ షరీఫ్ గారు, సమీనా, సామియా నయ్యర్, జోనల్ తో పాటు ఉపాధ్యాయుల బృందం పాల్గొన్నారు.



మహా పత్రిక
ANN తెలుగు

# సమాజ నిర్మాణం తరగతిగదిలోనే..

**ఖమ్మం సిటీ, మహా:** సమాజ నిర్మాణం తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో శుక్రవారం జరిగిన బాలల దినోత్సవ వేడుకలలో జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్ తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య పర్యవేక్షణలో జరిగిన చిల్డ్రన్స్ డే వేడుకలలో తొలుత భారత దేశ ప్రథమ ప్రధానమంత్రి చాచా నెహ్రూ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి శ్రీరామ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను స్వేచ్ఛగా వివక్షత రహితంగా పెంచాలని కోరారు. పిల్లలను సమాజ రుగ్మతల పట్ల నిత్యం అవగాహన కల్పించి చైతన్యం పెంచాలని తెలియజేశారు. స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో చిన్నారులకు పలు రకాల పోటీలను నిర్వహించి ప్రోత్సహించడం అభినందనీయం అన్నారు. తాను చిన్నప్పుడు స్టేజ్ పైకి వెళ్లిన సందర్భాలు లేవని కానీ ఈ పాఠశాలలో చిన్నారులు అవలీలగా స్టేజిపై అనర్గళంగా మాట్లాడడం, పలు పోటీలలో పాల్గొనడం, లఘు నాటికలలో తమ ప్రావీణ్యాన్ని చూపించడం అద్భుతం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు పాల్గొన్నారు.



# సీతారామారావు మరణం తీరని లోటు

**ఖమ్మం,మహా:** రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించి, పదవి విరమణ పొందిన తర్వాత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి స్వచ్ఛందంగా సహకరిస్తూ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆదిరాజు సీతారామారావు మృతి తీరని లోటని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవి విరమణ పొందిన ఉద్యోగి అయిన కీలకంగా ఉంటూ ఉద్యోగులు, అధికారులకు స్వచ్ఛందంగా సహకరించే మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గతంలో సీతారామారావు ఎందరో కలెక్టర్లకు సీసీగా పనిచేయడంతో పాటు తహసిల్దార్ గా పనిచేసి పదవీ విరమణ పొందారని, అందరి మన్ననలు పొందారని, వారి సేవలు మరవలేనివాని అన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో లాభాల పంట

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- జనవరి -2026 లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ నిర్వహించాలి
- కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం
- కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల





**ఖమ్మం,మహా:** ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట పండుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 6 మండలాలు, కొత్తగూడెం జిల్లాలో 4 మండలాల పరిధిలో విస్తృతంగా ఆయిల్ పామ్ పంట సాగు అవుతున్నందున గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లో జనవరి 2026 లో ట్రయల్ రన్ జరిగేలా చూడాలని అన్నారు. ఏర్పాటు పనులు 2 షిఫ్టులలో జరగాలని మంత్రి ఆదేశించారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా 200, పరోక్షంగా 700 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. గోద్రెజ్ కంపెనీ రిఫైనింగ్ ఫ్యాక్టరీ కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. గోద్రెజ్ కంపెనీ తో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు కూడా సీఎం రేవంత్ రెడ్డి ఎంఓయూ కుదుర్చు కోవడం జరిగిందని, దానికి సంబంధించిన భూమి త్వరలోనే అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారతదేశం ఇప్పటికే 97 శాతం పైగా ఆయిల్ ఇతర దేశాల నుంచి దిగుబడి చేసుకుంటుందని అన్నారు. రైతులు ఎటువంటి సంకోచం లేకుండా ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం జరుగుతున్నదని, ఆయిల్ పామ్ పంటకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో దేశంలోనే అత్యధికంగా ఆయిల్ పామ్ రాష్ట్రంలో సాగు అవుతుందని అన్నారు. సిద్దిపేటలో 125 టన్నుల సామర్థ్యంతో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి, వినియోగంలో ఉందని తెలిపారు. పెద్దపల్లిలో తిరుమల ఆయిల్ కంపెనీ నిర్మించే ఫ్యాక్టరీ జనవరి 2026, వనపర్తి లో నిర్మాణం జరిగే ఫ్యాక్టరీ ఫిబ్రవరి 2026, సత్తుపల్లి లో ఆయిల్ ఫెడ్ నిర్మిస్తున్న ఫ్యాక్టరీ జూన్ 2026 నాటికి సిద్ధం అవుతాయని, రాబోయే సంవత్సరంలో దాదాపు 7 ఆయిల్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ప్రారంభం అవుతాయని అన్నారు. రాష్ట్రంలో 14 ప్రయివేటు, 7 ఆయిల్ ఫెడ్ ద్వారా ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు పాల్గొన్నారు.

# కూసుమంచిలో కాంగ్రెస్ సంబరాలు




**కూసుమంచి, మహా:** జూబ్లిహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ భారీ మెజారిటితో ఘన విజయం సాధించడంతో కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ నాయకులు శుక్రవారం కూసుమంచి మండల కేంద్రంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంఫ్ కార్యాలయం నుంచి కూసుమంచి బస్టాండ్ సెంటర్ వరకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో మోటర్ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూసుమంచి మండల కేంద్రంలో టపాసులు కాల్చి, స్వీట్లు పంచుకున్నారు. రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై క్యాంఫ్ కార్యాలయ ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ లో కాంగ్రెస్ పార్టీ లేదని, ప్రజల్లో వ్యతిరేకత ఉందని, అందుకే మేమే గెలుస్తున్నామని ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల నాయకులు వీర్రవీగారని, కానీ హైదరాబాద్ ప్రజలు అద్భుతమైన తీర్పు ఇచ్చారని తెలిపారు. ప్రజలందరు అభివద్ధి కోరుకున్నారని, అందుకే కాంగ్రెస్ పార్టీకి టు వేసి నవీన్ యాదవ్ తో పాటు సీఎం రేవంత్ రెడ్డిని గెలిపించారని కొనియాడారు. సీడీసీ చైర్మన్ సూర్యనారాయణరెడ్డి, జూకూరి గోపాల్ రావు, వడ్తియా సెట్రామ్ నాయక్, బజ్జూరి వెంకట్ రెడ్డి, మహిపాల్, పోటు లెనిన్, చాట్ల పరుశురామ్, మాదాసు ఉపేందర్ హాజరైయ్యారు.

# ఘనంగా జాతీయ బాలల దినోత్సవ వేడుకలు

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేసిన లేళ్ళ




**జూలూరుపాడు, మహా:** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు లేళ్ళ వెంకటరెడ్డి పెన్నులు, నోట్ బుక్స్, స్వీట్లు పంపిణీ చేశారు. చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకొని, చిన్నారులతో కలిసి బాలల దినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిధి లేళ్ల వెంకటరెడ్డిని పాఠశాల ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జుంకీలాల్, పాఠశాల ఉపాధ్యాయ బృందం తో పాటు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, దుద్దుకూరి మధుసూదనరావు, వేల్పుల నరసింహారావు, కంచర్ల హరీష్, నాగరాజు పాల్గొన్నారు.

# వరి ధాన్యం మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం బోడు రైతు వేదిక ప్రాథమిక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం మొక్కజొన్న కేంద్రాన్ని ప్రారంభించిన ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ... దళారుల చేతిలో రైతులు మోసపోవద్దని ప్రభుత్వం ధర కల్పించి కొనుగోలు చేస్తుందని ప్రజలను మోసం చేస్తున్న దళారులను పోలీసులు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు కోరం సురేందర్ మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్ ఎమ్మార్వో వీరభద్రం డి ఏ ఓ బాబురావు ఏడి ఏ లాల్చంద్ ఏవో అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.

# చాచా నెహ్రూను ఆదర్శంగా తీసుకోవాలి



**కొత్తగూడెం రూరల్, మహా:** విద్యార్థులందరూ చాచా నెహ్రూ ను ఆదర్శంగా తీసుకొని సమాజంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రధానోపాధ్యాయులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. చాచా నెహ్రూ జన్మదినం సందర్భంగా నిమ్మలగూడెం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశాన్ని కూడా నిర్వహించారు. తొలుత చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థుల యొక్క ప్రతిభను తల్లి తండ్రుల సమక్షంలో ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు మద్దెల శివకుమార్ మాట్లాడుతూ స్వాతంత్రోద్యమంలో పండిత్ జవహర్లాల్ నెహ్రూ క్రియాశీలక ఉద్యమకర్తగా ఎన్నోసార్లు జైల్లోకి వెళ్లి లాఠీ దెబ్బలు తిని మహాత్మా గాంధీ భారతరత్న అంబేద్కర్ బాలగంగాధర తిలక్ సర్దార్ వల్లభాయ్ పటేల్ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భగత్ సింగ్ అల్లూరి సీతారామరాజు ఆజాద్ చంద్రశేఖర్ లాంటి గొప్ప స్వాతంత్రోద్యమ యోధులతో కలిసి పనిచేసి మనకు స్వాతంత్రం రావడంలో కీలకపాత్ర వహించారని పేర్కొన్నారు.

# జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపు

## రెహమత్ నగర్ నుంచే ప్రారంభమైన విజయపు జోరు



**అశ్వారావుపేట/ములకలపల్లి, నవంబర్ 14, మహా :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం సాధించడంతో నియోజకవర్గం మొత్తం కాంగ్రెస్ శ్రేణుల్లో సంబరాలు నెలకొన్నాయి. ఈ సందర్భంలో కాంగ్రెస్ నాయకుడు సురభి రాజేష్ మాట్లాడుతూ ఈ విజయం సాధారణ గెలుపు కాదని, కార్యకర్తల కృషికి ప్రజల నమ్మకం జోడించబడిన ఫలితమని పేర్కొన్నారు. రెహమత్ నగర్ డివిజన్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పర్యవేక్షణలో జరిగిన ప్రచారం ఈ ఎన్నికల్లో ప్రధాన ఆకర్షణగా నిలిచిందని చెప్పారు. ముఖ్యంగా ప్రచార సమయంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాడిన పాట సోషల్ మీడియాలో వైరల్ కావడంతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహానికి రెక్కలొచ్చాయని రాజేష్ అన్నారు. బీసీ అభ్యర్థికి అవకాశం ఇచ్చి కాంగ్రెస్ పార్టీ కొత్త చరిత్రను సృష్టించిందని, జూబ్లీహిల్స్ ప్రజలు ఆ నిర్ణయాన్ని అభినందిస్తూ ప్రజాస్వామ్య పరిరక్షణకు నిలబడినట్టు స్పష్టం చేశారని రాజేష్ పేర్కొన్నారు.

# జవహర్లాల్ నెహ్రూ జీవిత చరిత్ర ఆదర్శం కావాలి



**చింతకాని, మహా:** భారత ప్రథమ ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రు జీవిత చరిత్ర చిన్నపిల్లలు ఆదర్శంగా తీసుకోవాలని మతికేపల్లి మార్కెట్ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు కోరినారు. జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నాగులవంచ ప్రాథమిక పాఠశాలలో మరియు అంగన్వాడి సెంటర్లో చిన్నపిల్లలకు స్వీట్లు పంపిణీ చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ నెహ్రూ ఆశయ సాధన కోసం చిన్న వయసులోనే కష్టపడి చదవటం నేర్చుకోవాలని ఆయన హితవు పలికారు. చాచా నెహ్రూకు చిన్నపిల్లలు అంటే చాలా ఇష్టమని అందుకనే ఆయనపుట్టినరోజును బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నారనిఆయన తెలిపారు జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, గ్రామ కార్యదర్శి బి చిరంజీవి, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య పాల్గొన్నారు.

# లారీలతో ఊపిరాడట్లేదు

- జీవనం భయాందోళనల్లో గ్రామస్తులు..
- రాజుపేట గ్రామంలో ఇసుక-బొగ్గు టిప్పర్ల అల్లర్లు..
- దుమ్ము-ధూళితో రోగాల బారిన ప్రజలు..
- టెంట్లు వేసుకుని మరి ధర్నా..



**మణుగూరు, మహా :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మున్సిపాలిటీ పరిధిలోని రాజుపేట గ్రామస్తులు ప్రాణభయంతో జీవిస్తున్నారు. బొగ్గు టిప్పర్లకే విసిగిపోయిన గ్రామస్తులకు ఇప్పుడు ఇసుక లారీల రాకపోకలు మరింత ఆందోళనకు గురిచేస్తుంది. అతివేగం, నిర్లక్ష్య ధోరణితో నడిచే ఈ లారీలు గ్రామస్తులను రాత్రింబవళ్లు నిద్రలేకుండా చేస్తున్నాయి. దుమ్ము-ధూళితో ఇళ్లు పొగమంచు వాతావరణాన్ని తలపిస్తున్నాయన్నట్టుగా మారిపోయాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం లారీల శబ్దంతో.. వేగంగా దూసుకు వచ్చే లారీలతో పెద్దలతోపాటు పిల్లలు కూడా భయపడుతున్నారు.. అంటూ రాజుపేట గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దుమ్ము వల్ల దగ్గు, శ్వాస సమస్యలు తీవ్రమయ్యాయని వాపోతున్నారు. రహదారులపై పెద్దపెద్ద గోతుల వల్ల బైక్‌పై వెళ్లడమే ప్రమాదమైపోయిందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని ప్రధాన రహదారిపై రోజూ వందల టన్నుల బరువుతో దూసుకుపోతున్న బొగ్గు%-%ఇసుక లారీల వాహనాలు కారణంగా రహదారి పూర్తిగా దెబ్బతిన్నదని, ఇప్పటికే పలు ప్రమాదాలు సంభవించాయని గ్రామస్తులు చెబుతున్నారు. కొంతమంది ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు, పలువురు తీవ్రంగా గాయపడిన సందర్భాలు తమను మరింత భయాందోళనలకు గురిచేశాయని వాపోయారు. మున్సిపాలిటీ రాజుపేట ప్రధాన రహదారిపై శుక్రవారం టెంట్ వేసుకుని పెద్ద ఎత్తున గ్రామస్తులు ధర్నాకు దిగారు. ముఖ్యంగా మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని లారీల ఆగడాలను ఆపాలని నినదించారు. పగలు%-%రాత్రి అనే తేడా లేకుండా లారీలు దూసుకుపోతున్నాయని, నిద్ర సరిగా లేక నిద్రలేమితో బాధపడుతున్నామని మహిళలు వాపోయారు. ఇప్పటికే ఉన్న ఇసుక, బొగ్గు టిప్పర్లతో ఇబ్బంది చాలనట్టు, కొత్తగా ఇసుక కాంట్రాక్టర్లు మరిన్ని ర్యాంపులకు ఈ రహదారినే వినియోగించేందుకు ప్రయత్నిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఇసుక ర్యాంపుల మధ్య గొడవలు తలెత్తి, మణుగూరు పోలీస్‌స్టేషన్‌లో కేసులు కూడా నమోదైనట్లు సమాచారం ఉందని చెబుతున్నారు. ఇంత జరుగుతున్నా, అధికారులు స్పందించకపోవడం బాధాకరమని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వాధికారులు స్పందించి సమస్యకు సరైన పరిష్కారం చూపాలని ఆందోళనకారులు డిమాండ్ చేస్తున్నారు.

# రాధికా కాన్సెప్ట్ స్కూల్‌లో బాలల దినోత్సవం

**మణుగూరు, మహా:** మణుగూరు మండలం పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్ మణుగూరు రాధిక కాన్సెప్ట్ స్కూల్లో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కోలాటం, వివిధ ఫ్యాన్సీ డ్రెస్ లలో, నృత్యాలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాఠశాల చైర్మన్ గంగిరెడ్డి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ బాలల దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను చిన్నారులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు జయ సింహా రెడ్డి సంపత్, బద్ధం శ్రీనివాస్ రెడ్డి, నూకారపు రమేష్, ప్రధానోపాధ్యాయులు నరేష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# బాల్యవివాహాల నిర్మూలనపై విస్తృత ప్రచారం చేయండి



**కొత్తగూడెం రూరల్, మహా:** భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా మార్చడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పిలుపు నిచ్చారు. యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట "(ఎయిడ్)సంస్థ ఆధ్వర్యంలో బాల్యవివాహాల నిర్మూలనకై వందరోజుల ప్రచార ఉద్యమ గోడ పత్రికను ఆయన శుక్రవారం తన చాంబర్లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బాల్యవివాహాలు లేని తెలంగాణ లక్ష్యంలో భాగంగా భద్రాద్రి జిల్లాను బాల్య వివాహ రహిత జిల్లాగా తెలంగాణలో కీర్తికెక్కెలా అధికారులు స్వచ్ఛంద సంస్థలు జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. స్వయం సహాయక బృందాల వారు అంగన్వాడీలు ఆశా కార్యకర్తలు మహిళలు ఈ బాల్య వివాహ నిర్మూలన ప్రచారోద్యమంలో కీలక భూమిక పోషించాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని ఆయన పిలుపునిచ్చారు.

# డ్రగ్స్ జోలికి పోకండి

## అభివృద్ధిపై దృష్టి పెట్టండి

- యువత కుటుంబానికి భరోసాగా ఉండాలి
- చదువుతోపాటు సామాజిక సేవలో పాల్గొనండి
- డ్రగ్స్‌పై యుద్ధం ముగింపు సభలో వక్తలు
- పోలీసుల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ





**భద్రాద్రి బ్యూరో, మహా:** మత్తు పదార్థాల జోలికి పోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకొని కుటుంబానికి భరోసాగా నిలవాలని పలువురు వక్తలు పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా పోలీసుల ఆధ్వర్యంలో నెల రోజుల పాటు "చైతన్యం- డ్రగ్స్ పై" యుద్ధం పేరుతో అనేక అవగాహనా కార్యక్రమాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ముగింపు సందర్భంగా శుక్రవారం కొత్తగూడెం పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రకాశం స్టేడియం వరకు కొనసాగింది. అనంతరం సింగరేణి స్టేడియంలో జరిగిన సభలో ముందుగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు మాట్లాడుతూ డ్రగ్స్ వాడకం అనేది వ్యక్తిగత సమస్య కాదని ఇది సామాజిక రుగ్మత అని దీనిపై పోలీసులతో పాటు ప్రతి పౌరుడు యుద్ధం చేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా ఈ చైతన్యం కార్యక్రమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ముగింపు వేడుకలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులకు స్వచ్ఛంద సంస్థలకు జిల్లా ప్రజలకు ప్రజాప్రతినిధులకు అధికారులకు ధన్యవాదాలు తెలియజేశారు.జిల్లాను "డ్రగ్స్ రహిత భద్రాద్రి"గా తీర్చిదిద్దేందుకు ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారాన్ని ధైర్యంగా తమకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

### డ్రగ్స్ వద్దు..అభివృద్ధి లక్ష్యంగా...

కలెక్టర్ జితేష్ పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వ యంత్రాంగం తరపున డ్రగ్స్ నిర్మూలనకు తీసుకోవాల్సిన చర్యలను అభివృద్ధికి డ్రగ్స్ లేని సమాజం యొక్క ఆవశ్యకతను వివరించారు. నెల రోజుల పాటు ఎస్పీ సారధ్యలో విజయవంతంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పోలీసు శాఖను చైతన్యం అవగాహనా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న యువతను విద్యార్థులను అభినందించారు. డ్రగ్స్ సమస్య కేవలం చట్టాన్ని అమలు చేసే సమస్య కాదని ఇది సామాజిక ఆర్థిక అభివృద్ధికి పెద్ద అవరోధమని పేర్కొన్నారు. డ్రగ్స్ నిర్మూలనలో పోలీసులతో పాటు ప్రభుత్వ యంత్రాంగం విద్య, వైద్యం, సంక్షేమం చురుగ్గా పాల్గొనాలని నొక్కి చెప్పారు. జిల్లాలోని విద్యా సంస్థలు హాస్టళ్లలో ప్రత్యేక నిఘా ఉంచాలని అనుమానాస్పద కార్యకలాపాల గురించి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు నిర్భయంగా అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు. యువత డ్రగ్స్‌కు బానిసలు కాకుండా ఉండేందుకు క్రీడలు కళలు సాంస్కృతిక కార్యక్రమాలు వంటి సానుకూల ప్రత్యామ్నాయాలను అలవాటు చేసుకుని డ్రగ్స్‌కు వ్యతిరేకంగా యువత సైనికులుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ బారిన పడిన వారికి సరైన చికిత్స పునరావాస సౌకర్యాలు కల్పించడానికి జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు.

### డ్రగ్స్ తయారీ విక్రయం క్షమించరాని నేరం..

జిల్లా జడ్జి పాటిల్ వసంత్ మాట్లాడుతూ డ్రగ్స్ నియంత్రణకు సంబంధించిన చట్టపరమైన అంశాలు నేరస్తులకు విధించే శిక్షలు న్యాయ వ్యవస్థ పాత్ర గురించి వివరించారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు సంబంధించిన చట్టం ఎంత కఠినంగా ఉంటుందో వివరించారు. డ్రగ్స్ తయారీ సరఫరా విక్రయం వాడకం అనేది క్షమించరాని నేరం అని నొక్కి చెప్పారు. ఈ చట్టం కింద నేరం రుజువైతే కఠిన కారాగార శిక్షలు భారీ జరిమానాలు ఉంటాయని యువతకు సూచించారు. డ్రగ్స్ రహిత సమాజం కోసం న్యాయ వ్యవస్థ ఎల్లప్పుడూ పోలీసులకు ప్రజలకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులకు జ్ఞాపికలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, జిల్లా అటవీ అధికారి కృష్ణ గౌడ్, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, సూపరింటెండెంట్ జానయ్య, మున్సిపల్ కమీషనర్ సుజాత, డిఎస్పీలు రెహమాన్, చంద్రభాను, రవీందర్ రెడ్డి, సతీష్ కుమార్, మల్లయ్య స్వామి, అశోక్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సింగరేణి పాఠశాలలో.. ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**మణుగూరు, మహా:** పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా మణుగూరు ఏరియా పివీ కాలనీ సింగరేణి ఉన్నత పాఠశాలలో శుక్రవారం బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ఆర్ కళ్యాణి నాయకత్వం వహించి.. నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం విద్యార్థులు ఆటపాటలు, ఫ్యాన్సీ డ్రస్ ప్రదర్శనలతో అలరించారు. వేడుకల సందర్భంగా హెచ్ఎం ఆర్ కళ్యాణి మాట్లాడుతూ భారత తొలి ప్రధానిగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా పేరుపొందిన జవహర్లాల్ నెహ్రూ జీవితమే విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఇంచార్జ్ హెచ్ఎం వేణు, ఉపాధ్యాయులు వెంకన్న, శత్రు, లక్ష్మి, మమత, రాజసింహ, షాహిద్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరులో కాంగ్రెస్ సంబరాలు



**మణుగూరు, మహా:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు నేపథ్యంలో మణుగూరు కాంగ్రెస్ కార్యకర్తలు శుక్రవారం పట్టణంలో విజయోత్సవ సంబరాలు జరిపారు. అంబేద్కర్ సెంటర్ నుంచి ప్రారంభమైన బైక్ ర్యాలీ పట్టణ ప్రధాన రహదారి మీదుగా సాగింది. ర్యాలీలో కార్యకర్తలు కాంగ్రెస్ జెండాలతో నినాదాలు చేస్తూ సంబరాలు నిర్వహించారు. అనంతరం బాణాసంచా కాల్చి పార్టీ గెలుపుని వేడుకగా జరుపుకున్నారు. అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ కార్యకర్తలు డ్యాన్సులు చేస్తూ, డీజే సౌండ్ మధ్య భారీగా సంబరాలు నిర్వహించారు. స్థానిక నేతలు, యువజన విభాగం, మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని జూబ్లీహిల్స్ గెలుపును ప్రజలు ఇచ్చిన తీర్పుగా అభివర్ణించారు. సంబరాల సందర్భంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్ మాట్లాడుతూ జూబ్లీహిల్స్ విజయం ప్రజలు కాంగ్రెస్‌పై ఉంచిన విశ్వాసానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రజలు మా పార్టీని విజయపథంలో నడిపిస్తున్నారని, ఉమ్మడి ఖమ్మం జిల్లా శాసనసభ్యులు, మంత్రులపై ప్రతిపక్ష నాయకులు నోరు పారేసుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌ను దెబ్బతీయాలన్న ప్రతిపక్షాల ప్రయత్నాలు ప్రజలే తిప్పికొడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శివ సైదులు, కూచిపూడి బాబు, రహీం పాషా, గాండ్ల సురేష్, పాతూరు వెంకన్న, చింతల కృష్ణ, మహిళా మండలి నాయకులు సౌజన్య తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అటవీ సంరక్షణ అందరి బాధ్యత

**భద్రాద్రి బ్యూరో, మహా:** అటవీ భూముల సంరక్షణ అందరి బాధ్యత అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా అటవీ సంరక్షణ కమిటీ సమావేశం ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అటవీ భూముల పరిరక్షణను అన్ని శాఖలు సమన్వయంతో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. గిరిజనులు పోడు నరికకుండా చూడటం అత్యవసరమని ఇందుకోసం వారికి తగిన జీవనోపాధి అవకాశాలు కల్పించడం కీలకమని చెప్పారు.జిల్లాలో గుత్తికోయ గిరిజనుల నివాస గుంపులు వారి జనాభా అవసరమైన సౌకర్యాలపై పూర్తి నివేదికలను సిద్ధం చేసి ఆ నివేదికల ఆధారంగా వారికి తగిన ప్రదేశాల్లో అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అటవీ సంరక్షణ భవనాలను నిర్మించి వాటి ద్వారా గిరిజనుల అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. గిరిజనులకు చేపల పెంపకం శిక్షణ, లైవ్లీహుడ్ షెడ్ల ఏర్పాటు వంటి జీవనోపాధి కార్యక్రమాలు చేపడితే పోడు నరికే పరిస్థితులు గణనీయంగా తగ్గుతాయని కలెక్టర్ పేర్కొన్నారు. జీవనోపాధి కల్పించిన తర్వాత కూడా ఎవరైనా పోడు నరికితే పీడీ యాక్ట్ అమలు చేయాలని హెచ్చరించారు.



# జూబ్లీహిల్స్ ప్రజల తీర్పు బిఆర్ఎస్ అహంకారానికి చెంప దెబ్బ : ఖాన్

**బూర్గంపహాడ్ మహా:** జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలు చాలా చక్కని తీర్పు ఇచ్చారని ఈ గెలుపు బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు లాంటిదని డిసిసి మైనార్టీ సెల్ చైర్మన్ మహమ్మద్ ఖాన్ అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ సంచలన గెలుపును పురస్కరించుకొని బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గంపూడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో టపాసులు కాల్చి కేక్ కట్ విజయోత్సవ వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా మహమ్మద్ ఖాన్ దుగ్గంపూడి కృష్ణారెడ్డి మాట్లాడుతు ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ ను నమ్ముకుంటే ఏం జరుగుతుందో జూబ్లీహిల్స్ ప్రజలు నిరూపించారని ఇది బిఆర్ఎస్ పార్టీకి చెంపపెట్టు అని విమర్శించారు. ఎలాగైనా గెలవాలన్న ఆలోచనతో సిగ్గు ఎగ్గు వదిలేసి నవీన్ యాదవ్ ను ఆయన కుటుంబాన్ని రౌడీలు గుండాలు అంటూ విమర్శించారని కానీ ప్రజలు ఎవరు రౌడీలో ఎవరు గుండాలో తేల్చేసారన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షుడు బెల్లంకొండ వాసు, మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, పిచ్చిరెడ్డి, రహీం ఖాన్, తిరుపతి చంటి, దామోదర్ రెడ్డి, ప్రభాకర్, లాలయ్య, అనిల్, కిరణ్, నరసింహారావు, ఉండేటి వెంకన్న, కోట నాగిరెడ్డి, వరుస సైదులు, మాచర్ల శ్రీను,చందు, శ్రీను పాల్గొన్నారు.

## లేళ్ళ చేతులు మీదుగా ఇందిరమ్మ గృహప్రవేశం



**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని అనంతారం గ్రామానికి చెందిన సానం రవి, ఉషశ్రీ దంపతులు తమ ఇందిరమ్మ ఇంటి నూతన గృహప్రవేశాన్ని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, లేళ్ళ వెంకటరెడ్డి చేతులు మీదుగా శుక్రవారం చేశారు. ఇందిరమ్మ నూతన గృహప్రవేశ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని రుబ్బెన్ కట్ చేసి గృహప్రవేశ కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన గృహప్రవేశం చేసిన రవి, ఉషశ్రీ దంపతులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అతిథులను రవి, ఉషశ్రీ దంపతులు శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మంగీలాల్ నాయక్, వెంగన్నపాలెం మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదనరావు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు, కోర్స రమేష్, పోగుల నరసింహారావు, గణప శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జవహర్ విద్యాలయంలో బాలల దినోత్సవం




అశ్వారావుపేట, నవంబర్ 14, మహా : దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ 136వ జయంతి సందర్భంగా జవహర్ విద్యాలయంలో నిర్వహించిన బాలల దినోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఉదయం నుంచే పాఠశాల ఆవరణ పిల్లల నవ్వులు, రంగుల శోభ, సంబరాలతో పండగలా మారిపోయింది. వేదికపై విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు, సాంస్కృతిక విన్యాసాలు, పాటలు అక్కడికి వచ్చిన వారిని మంత్రముగ్ధుల్ని చేశాయి. ప్రతి ప్రదర్శనపై చప్పట్ల వర్షం కురిసి చిన్నారుల్లో ఉత్సాహాన్ని మరింత పెంచింది. పిల్లల ప్రతిభను వెలికితీసే కార్యక్రమాలుగా చిత్రలేఖనం, తెలుగు–ఇంగ్లీషు రచనా నైపుణ్య పోటీలు, సృజనాత్మక ఆలోచనల ప్రదర్శనలు నిర్వహించగా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

## జిల్లాలో 882 చెరువులు.... 3.48 కోట్ల చేప పిల్లలు



**నేలకొండపల్లి, మహా:** జిల్లాలో మత్స్యకారుల అభివృద్ధి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా మత్స్యశాఖాధికారి జీ.శివప్రసాద్ పేర్కొన్నారు. మండలంలోని చెరువుమాధారం చెరువు లో శుక్రవారం చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు...జిల్లాలోని మత్స్యకారుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 882 చెరువులలో 3.48 కోట్ల చేప పిల్లలను వదిలేందుకు కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. ఇప్పటి వరకు 202 చెరువులలో 65 లక్షల చేప పిల్లలను వదిలినట్లు తెలిపారు. కట్ల, రవ్వ, మరిగాల చేప పిల్లల రకాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరువుమాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు యం.డీ.ఖాసిం, ఉపాధ్యాక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, డైరెక్టర్లు బలరాం, కోటేశ్వరరావు, భాను, ప్రసాద్,శేషయ్య, మస్తాన్, రోశయ్య. వి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధే లక్ష్యం



**దమ్మపేట, మహా :** మండల కేంద్రంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని స్వయంగా పరిశీలించే నాయకుడిగా గుర్తింపును సంపాదించిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె, శుక్రవారం మండలకేంద్రంలో జరుగుతున్న సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టు పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ప్రజల భద్రత, రాత్రి వేళల రాకపోకలకు అనుకూలంగా, పట్టణం అందంగా కనిపించేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని ఆయన పేర్కొన్నారు.

### ప్రజాభివృద్ధే లక్ష్యం

ఉదయం నుంచి సాయంత్రం వరకు దమ్మపేటలో పర్యటించిన ఎమ్మెల్యే జారె, సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్ట్ ప్రదేశాలను సందర్శించి, లైటింగ్ పోల్స్ ఏర్పాటు, వైరింగ్, ట్రాన్స్ఫార్మర్ కనెక్షన్లు, కంట్రోల్ సిస్టమ్స్, కేబుల్స్ నాణ్యత వంటి వివిధ అంశాలను అధికారులతో సమీక్షించారు. ప్రాజెక్టు పురోగతిపై పనిచేస్తున్న ఇంజనీర్లు, కాంట్రాక్టర్లు వివరాలు తెలియజేశారు. పనుల్లో జరిగిన ఆలస్యంపై కారణాలు అడిగి తెలుసుకున్నా ఆయన, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఎటువంటి ప్రక్కదారి పడకుండా పనులు సమయానికి పూర్తిచేయాలని సూచిం చారు.

### "నాణ్యతపై రాజీ లేదు" ఎమ్మెల్యే హెచ్చరిక

పనులను పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే జారె కఠినంగా మాట్లాడుతూ "ప్రభుత్వం అందించిన ప్రతి పైసా ప్రజల డబ్బే. ఈ నిధులు వృథా కాకుండా, పనులు అత్యుత్తమ నాణ్యతతో జరగాలి. నాణ్యతపై ఎలాంటి రాజీకి అవకాశం లేదు. పని చేస్తున్న ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలి." అని చెప్పారు. పోల్స్ బిగింపు, బీమ్ స్థిరత, ఫౌండేషన్ లోతు, కేబుల్స్ దృఢత్వం వంటి సాంకేతిక అంశాలను కూడా ఆయన వ్యక్తిగతంగా పరిశీలించి, ఇంజనీర్లకు సూచనలు చేశారు.

### ఉపయోగపడేలా చూడండి

రాత్రివేళ వెలుతురు సమస్యల వల్ల గతంలో ప్రజలు ఎదుర్కొన్న అసౌకర్యాలను ప్రస్తావిస్తూ, ఈ సెంట్రల్ లైటింగ్ పనులు పూర్తికాగానే పరిస్థితి పూర్తిగా మారుతుందని, రహదారులు మరింత సురక్షితంగా మారుతాయని ఎమ్మెల్యే తెలిపారు. "ప్రజలు ఎదురుచూస్తున్నారు. ఈ పనులు పూర్తికాగానే దమ్మపేట రూపు మార్పు కుంటుంది. అందుకే పనులు వేగంగా జరగాలి" అని ఆయన అధికారులను ఆదేశించారు.

### గ్రామ ప్రజల ధన్యవాదాలు

ఎమ్మెల్యే పర్యటన సందర్భంగా స్థానిక ప్రజలు ఆయనను కలుసుకుని సమస్యలు వివరించారు. వీధుల వెలుతురు, రోడ్డు భద్రత, ట్రాఫిక్ సమస్యలు, కాలనీల్లో లైట్ల కొరత వంటి అంశాలపై ప్రజలు వివరించిన పలు సమస్యలకు వెంటనే స్పందించి పరిష్కారం చూపుతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. పరిశీలన అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ "ఎమ్మెల్యే గారు స్వయంగా వచ్చి పనులు చూసుకోవడం మాకు ఆనందంగా ఉంది. ఇలాంటి నాయకులు ప్రజల కోసం పని చేస్తారు" అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పెద్దలు, విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బంది, ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

### అభివృద్ధి దిశగా దమ్మపేట

గత కొంతకాలంగా దమ్మపేటలో అనేక అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. రహదారుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థ, గ్రామీణ మౌలిక సదుపాయాలు, విద్యుత్ వ్యవస్థల అభివృద్ధి వంటి పలు ప్రాజెక్టులు ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్నాయని సమాచారం.సెంట్రల్ లైటింగ్ ప్రాజెక్టు పూర్తికాగా పట్టణం మరింత ఆధునిక రూపంలో మారుతుందని అధికారులు తెలిపారు.

## జూబ్లీహిల్స్ విజయోత్సవ ర్యాలీ



**నేలకొండపల్లి, మహా:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం సాధించటంతో మండల కేంద్రంలో పార్టీ నాయకులు సంబురాలు నిర్వహించారు. పొట్టిశ్రీరాములు సెంటర్ లో టపాసులు కాల్చి... స్వీట్లు పంపిణీ చేశారు. రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ లు నృత్యాలు చేశారు. నాయకులు, కార్యకర్తలతో పాటు సందడి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు...జూబ్లీహిల్స్ ఓటర్లు కాంగ్రెస్ ప్రభుత్వం కు మద్దతు పలికారని అన్నారు. రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా కాంగ్రెస్ విజయం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాయపూడి నవీన్, యం.వెంకన్న, బొందయ్య, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, బోయిన వేణు, మేకల వెంకటేశ్వర్లు, లక్కం ఏడుకొండలు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, పాకనాటి కన్నారెడ్డి, రేగూరి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## 72వ సహకార వారోత్సవాలు



**ఖమ్మం సిటీ, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయంలో అఖిల భారత సహకార వారోత్సవాల 72వ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు జెండా ఆవిష్కరణ చేసి వారోత్సవాలను ప్రారంభించారు. జెండా ఆవిష్కరణ అనంతరం బ్యాంకు ఉద్యోగులు సహకారాభివృద్ధి, సహకార బలోపేతం కోసం మరింత కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. సహకార రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలుస్తుందని, ఈ వారోత్సవాలు సహకార భావనను సమాజంలో మరింత బలపరిచే అవకాశమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో కాకతీయ సహకార శిక్షణ కేంద్రం వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య , ఖమ్మం జిల్లా కేంద్ర సహకార అధికారి శ్రీ గంగాధర్ , బ్యాంకు సీఈఓ వెంకట ఆదిత్య , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు. బ్యాంకు సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# పినపాకలో ఎట్టకేలకు ధాన్యం కొనుగోలు కేంద్రం

మహా ఎఫెక్ట్

**పినపాక, మహా:**మండల పరిధి పినపాక లో శుక్రవారం పినపాక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (ప్యాక్స్) ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను అధికారులు ఎట్టకేలకు ప్రారంభించారు. ఈ నెల 13న ఆందోళన లో రైతన్న అనే శీర్షిక న మహా లోప్రచురించిన విషయం పాఠకులకు విధితమే. ఈ కథనానికి స్పందించిన అధికారులు ,సిబ్బంది ప్యాక్స్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ను ప్రారంభించారు. మహా పత్రిక కు రైతులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ప్యాక్స్ మండల అధ్యక్షులు శేఖర వర్మ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోడిశాల రామనాథం గౌడ్, పిఏసిఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


మహా
ఆందోళనలో రైతన్న





# కారేపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం

**కారేపల్లి, మహా:** బాలల దినోత్సవాన్ని శుక్రవారం వివిధ పాఠశాలలు, సంస్థలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బ్రిలియంట్ స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి వారికి బెరుకు జంకు లేకుండా పాఠ్యాంశాలు బోధించారు. చిన్నారులు జాతీయ నేతలు,డాక్టర్, పోలీస్, లాయర్ వేషాధారణతో అలరించారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమం లో బ్రిలియంట్స్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, నరేష్, సరోజ, జ్యోతి, ఉమారాణి, ముంతాజ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు. గాదెపాడు పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస, డిబెట్, ఎక్కాల పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు యూటీఎఫ్ మండల అధ్యక్షులు కేవీ.కృష్ణారావు బహుమతులు అందజేశారు. ఈకార్యక్రమంలో హెచ్ఎం. ఆర్. మల్లేశ్వరరావు, బీ.మంగీలాల్, బీ.బిక్కు,జీ.కిషన్, బీ.మురళి, జీ. కృష్ణవేణి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# బదిలీ కార్మికునికి మేవా ఆర్థికసాయం

**బూర్గంపహాడ్ మహా:** సారపాక గ్రామానికి చెందిన ముస్లిం ఎంపవర్మెంట్ వెల్ఫేర్ అసోసియేషన్(మేవా) వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో అశ్వాపురం మండలం అమెర్ద గ్రామానికి చెందిన ఐటిసి పిఎస్పిడిలో బదిలీ కార్మికుని గా పని చేస్తున్న ఇరుగు. సాంబశివరావు వైద్య ఖర్చులకోసం 10000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. ఇరుగు సాంబశివరావు పేపర్ మిషన్1ఎలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్లో బదిలీ కార్మికునిగా పనిచేస్తున్నారు ఇటీవల ఇతనికి ఊపిరితిత్తుల క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ అయింది గత కొంతకాలంగా అతని ఆరోగ్య పరిస్థితి బాగోలేక కుటుంబ సభ్యులు ఖమ్మం లోని ప్రైవేటు హాస్పిటల్ కు తీసుకు వెళ్ళడం అక్కడ వైద్య పరీక్షలు నిర్వహించగా ఊపిరితిత్తుల క్యాన్సర్ అని తేలడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లి అక్కడ చికిత్స అందిస్తున్నారు ప్రస్తుతం ఆయన చికిత్సకు అధిక వైద్య ఖర్చులు అవసరమవుతున్నాయి విషయం తెలుసుకున్న మేవా వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఇరుగు సాంబశివరావుని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆర్థిక సహాయం ను అందజేశారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ సాంబశివరావు మా అందరితో కలిసి పనిచేస్తూ అందరితో ఎంతో కలవిడిగా ఉంటూ అందరిని నవ్విస్తూ పలకరించేవాడని అతను త్వరగా కోలుకొని మళ్లీ డ్యూటీ కి వచ్చి మాతో కలిసి పని చేయాలని ఆ అల్లా సుభానుతాలను కోరుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా ,కమిటీ సభ్యులు మొహమ్మద్ సోహెల్ పాషా,నాగూర్ వలి (బాబా ). అబ్దుల్ అజీజ్,మొహమ్మద్ రెహమాన్ ,తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సహకార వారోత్సవాలు

**కారేపల్లి, మహా :** కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం రైతు ఉత్పత్తిదారుల సంస్థగా సేవలు అందించనుందని కారేపల్లి సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. సహకార వారోత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం సొసైటీ కార్యాలయం లో సహకార జెండాను ఎగరవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 311 సహకార సంఘాలును రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్పీవో) గా కేంద్రప్రభుత్వం గుర్తించిందన్నారు. ఖమ్మం జిల్లాలో గుర్తించిన నాల్గు సంఘాలలో కారేపల్లి సొసైటీ ఒకటి అని అన్నారు. ఎఫ్పీవో కు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేస్తుందన్నారు. ఎఫ్పీవోలో రూ.2వేలు సభ్యత్వం ఉంటుందని 750 మంది సభ్యులను చేర్చుకోవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సొసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్లరోషయ్య, దేగల ఉపేందర్, కార్యదర్శి బొల్లు హనుమంతరావు పాల్గొన్నారు.



# అయ్యప్ప పీఠానికి గ్రైండర్ వితరణ

**కారేపల్లి, మహా :** కారేపల్లి గంగమ్మతల్లి ఆలయం పక్కన నిర్మించిన సింగరేణి కమ్యూనిటీ హాల్లోని కారేపల్లి అయ్యప్ప భక్త బృందం పీఠానికి దాతలు శుక్రవారం గ్రైండర్ ను వితరణ చేశారు. పీఠం వద్ద నిర్వహిస్తున్న అన్నదానానికి దాతలు ఒరుగంటి రంగనాథ్-వనిత, ఇల్లందుల బాలాజీ-మాధవి, మురారిశెట్టి సత్యనారాయణ-చంద్రకళ దంపతులు రూ. 8 వేలు విలువైనగ్రైండర్ను అందించారు. అనంతరం అయ్యప్ప మాల దారులకు బిక్షా ఏర్పాటు చేశారు. ఇప్పటికే ఒరుగంటి రంగనాథ్ తమ మిత్రుల ద్వారా రూ.40 వేల విలువైన వంట సామాగ్రి అందజేసి ఉన్నారు. దాతలను పీఠం గురుస్వాములు ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పీఠం గురు స్వాములు పాలిక సారయ్య, గుగులోతు రాందాస్, కేతుమల్ల శ్రీనివాస్, సంగు సాయి, పాలిక శ్రీనివాస్, దంతాల వెంకటేశ్వర్లు, కనక వరప్రసాద్, పాలిక రమేష్, కట్టా రమేష్, ముక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



# పాఠశాలలు తనిఖీ చేసినస్పెషల్ ఆఫీసర్

**కారేపల్లి, మహా :** సింగరేణి మండలం లోని పాఠశాలలను స్పెషల్ ఆఫీసర్ జిల్లా సివిల్ సప్లయి అధికారి చందన్కుమార్ శుక్రవారం తనిఖీలు చేశారు. బీక్యాతండా ప్రాథమిక పాఠశాల ను సందర్శించి జిల్లా కలెక్టర్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఎర్లీ చైల్డ్ రీడ్ (ఈసీఆర్) కార్యక్రమాన్ని స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. ఎర్లీ చైల్డ్ రీడ్ తో పాటు కేజీబీవీ సింగరేణి , మైనారిటీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని స్పెషల్ ఆఫీసర్ పరిశీలించారు. ఈసందర్బంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి చదవగలగాలి అనే ఉద్దేశంతో ఈసీఆర్ను రూపొందించటం జరిగిందన్నారు. పాఠశాలలో ఎర్లీ చైల్డ్ రీడ్, మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంతప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో డి.జయరాజు, కేజీబీవీస్పెషల్ ఆఫీసర్ జి.ర%ు%్సీసౌజన్య, స్ట్రాంగ్ టీచర్ లక్ష్మణ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# కారేపల్లిలో ఘనంగా బాలల దినోత్సవం

**కారేపల్లి, మహా :** బాలల దినోత్సవాన్ని శుక్రవారం వివిధ పాఠశాలలు, సంస్థలలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. బ్రిలియంట్ స్కూల్లో బాలల దినోత్సవం సందర్భంగా చిన్నారులు ఉపాధ్యాయులుగా మారి తమ తోటి వారికి బెరుకు జంకు లేకుండా పాఠ్యాంశాలు బోధించారు. చిన్నారులు జాతీయ నేతలు,డాక్టర్, పోలీస్, లాయర్ వేషాధారణతో అలరించారు. చిన్నారులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈకార్యక్రమం లో బ్రిలియంట్స్ స్కూల్ కరస్పాండెంట్ మల్లెల నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, నరేష్, సరోజ, జ్యోతి, ఉమారాణి, ముంతాజ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు. గాదెపాడు పాఠశాలలో విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, ఉపన్యాస, డిబెట్, ఎక్కాల పోటీలను నిర్వహించారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు యూటీఎఫ్ మండల అధ్యక్షులు కేవీ.కృష్ణారావు బహుమతులు అందజేశారు. హెచ్ఎం. ఆర్. మల్లేశ్వరరావు, బీ.మంగీలాల్, బీ.బిక్కు,జీ.కిషన్, బీ.మురళి, కృష్ణవేణి పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించిన డీఎంహెచ్ఓ

**జూలూరుపాడు, మహా:** జూలూరుపాడు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. వైద్యశాల రికార్డులను, పంపిణీ చేస్తున్న మందులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆసుపత్రి సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని సూచించారు. రోగులకు ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవలను గురించి ఆరా తీశారు. సీజనల్ వ్యాధుల పట్ల ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా, సకాలంలో వైద్యం అందించేందుకు కృషి చేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చే రోగుల పట్ల అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు. ఆస్పత్రి పరిసరాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తేజస్వి, ఫార్మసిస్ట్ తులసిరాం, యుడిసి వెంకటేశ్వర్లు, స్టాఫ్ నర్స్ సుకుమారి, సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**బూర్గంపహాడ్ మహా:** భారత దేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా బూర్గంపహాడ్ మండల వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాల లు కళాశాలలలో బాలల దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. చాచా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.పలు పాఠశాలల్లో బాలల దినోత్సవం పురస్కరించుకొని క్రీడలతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలికల పాఠశాలలో పాఠశాల ప్రిన్సిపల్ గీతా జ్యోతి అధ్యక్షతన విద్యార్థినిలచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా విద్యార్థినీలు న్యూస్ పేపర్ తో తయారు చేసిన గౌన్లను వేదికపై ప్రత్యేక ప్రదర్శన నిర్వహించారు. న్యూస్ పేపర్లతో తయారు చేసిన గౌను ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు తమలోని సృజనాత్మకతను వెలికి తీసేలా వివిధ రకాల ప్రయోగాలను సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రదర్శించటం అభినందనీయమని అన్నారు. చదువుతోపాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని అన్నారు.

# బీజేపీ నాయకుల సంబరాలు



**బూర్గంపహాడ్ మహా:** బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఎన్డీఏ కూటమి ఘనవిజయం సాధించడంతో సారపాక ప్రధాన సెంటర్లో భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం బిజెపి నాయకులు బాణాసంచా కాల్చి చిందులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర నాయకులు ఏనుగుల వెంకటరెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు ఎక్కడ జరిగినా నరేంద్ర మోడీ చరిత్ర సృష్టించడం అనేది జరుగుతుందని బీహార్ లో రెండవసారి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఎన్డీఏ గెలుపు కు ప్రజల సహకరించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిలింగ్ నెంబర్ గూగులోత్ బాలు నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు బిజ్జం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు చుక్కపల్లి బాలాజీ, జిల్లా నాయకులు కేశగాని శ్రీనివాస్ గౌడ్, యువమోర్చా నాయకులు దుప్పటి సురేష్, మండల నాయకులు వెలిశెట్టి రామారావు, కోడి బోయిన రవి పటేల్, రావులపల్లి సాయి, వెలిశెట్టి పిచ్చయ్య నాయుడు, నరేష్ కుమార్, తదితర బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాపాలనకే ప్రజలు పట్టం కట్టారు



**పినపాక,మహా:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ ఘన విజయం సాధించి, ఆ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 25 వేల ఓట్లకు పైగా మెజార్టీతో గెలుపొందటం అభినందనీయమని కాంగ్రెస్ మండల అధ్యక్షులు రామనాథం అన్నారు. శుక్రవారం ఈ నేపథ్యంలో పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో కాంగ్రెస్ నేతల సంబరాలు అంబరాన్నంటాయి. కాంగ్రెస్ నేతలు డ్యాన్స్ చేస్తూ, టపాసులు పేల్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇదే విజయాన్ని స్థానిక సంస్థల్లో సైతం కొనసాగిస్తామని తెలిపారు. పినపాక మండలంలో 23 గ్రామపంచాయతీలు, 9 ఎంపీటీసీలు, జడ్పిటిసి గెలిచి ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లకు అందజేస్తామని తెలిపారు. ప్రతిపక్షాల కుట్రలను ప్రజలు తిప్పి కొట్టారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచ్ కస్తూరి లింగయ్య, స్వతంత్ర రెడ్డి, కూనారపు సత్యనారాయణ, సాంబయ్య, రామకృష్ణ, సంపత్, కొంపెల్లి మల్లేష్, మార్త మనోజ్, బండారు సాంబయ్య, గద్దల సమ్మయ్య, సత్యనారాయణ, వందలాదిమంది కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ గెలుపు సంబరాలు

**బోనకల్ మహా:** ఈ సందర్భంగా సీనియర్ కాంగ్రెస్ నాయకులు లిచేబ్రోలు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాణాసంచాకాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈసందర్భంగా చేబ్రోలు మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే కారణంఅన్నారు.

# పురుగుమందు త్రాగి యువతి మృతి

## ఆర్ఎంపీ వేధింపుతోనే ఆత్మహత్య - కుటుంబ సభ్యులు



**కారేపల్లి, మహా :** పురుగుమందు త్రాగి యువతి ఆత్మహత్య చేసుకున్న ఘటన కారేపల్లి మండలం రేలకాయలపల్లికి శుక్రవారం చోటుచేసుకుంది. రేలకాయలపల్లి కి చెందిన జర్పల సందీప్తి (20) ఖమ్మం లో ఉంటూ చదువుకుంటుంది. ఏన్కూర్ మండలానికి నామ నరేష్ రేలకాయలపల్లిలో ఆర్ఎంపీగా పని చేస్తున్నాడు. ఆర్ఎంపీ నరేష్ కొంతకాలంగా సందీప్తిని ప్రేమిస్తున్నాని, ఆమె ఉంటున్న ఖమ్మం వెళ్ళి సరదాగా పోటోలు దిగాడు. వీరి ప్రేమ విషయం తెలిసిన సందీప్తి తల్లిదండ్రులు బాలికను ఇంటివద్దనే ఉంచారు. ఈక్రమంలో నరేష్ తాము ఇద్దరు దిగినపోటోలను సోషల్‌మీడియా ద్వారా ప్రచారం చేయటంతో ఈ విషయమై యువతి తల్లిదండ్రులు నరేష్ వేధింపులకు గురిచేస్తున్నారని ఈనెల 6వ తేదిన నరేష్ పై కేసు పెట్టారు. ఈక్రమంలో యువతి గురువారం పురుగు మందు సేవించగా గమనించిన తల్లిదండ్రులు ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స నిర్వహిస్తుండగా పరిస్థితి విషమించి మృతి చెందింది. ఆర్ఎంపీ నరేష్ వేధింపులతోనే తమ బిడ్డ ఆత్మహత్యకు పాల్పడిందని యువతి తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.



# ఆదివాసి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించాలి

**పినపాక,మహా:** వలస ఆదివాసి గ్రామాలకు కనీస మౌలిక వసతులు కల్పించడం బాధ్యత అని ఓఆర్జిఐ అబ్జర్వర్ చంకిత్ కుమార్ అన్నారు. శుక్రవారం పినపాక మండలం వలస ఆదివాసి గ్రామమైన పిట్టతోగు గ్రామాన్ని సెన్సెస్ ఆఫీసర్స్ జాయిన్ డైరెక్టర్ జ్ఞాన శేఖర్ తో కలిసి పరిశీలించారు.ఆదివాసీ గ్రామాల్లో మౌలిక వసతులను స్వయంగా పరిశీలించారు. సెంట్రల్ టీమ్ ఆధ్వర్యంలో వాగు దాటి రహదారి సౌకర్యం లేకపోవడంతో నడిచి వెళ్లి అక్కడ పరిస్థితులు తెలుసుకున్నారు. అక్కడ తాగునీరు, ఇతర సౌకర్యాలను పరిశీలించారు. గ్రామానికి విద్యుత్ సౌకర్యం, విద్యా సౌకర్యం లేకపోవడం, పలు సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం పినపాక తాసిల్దార్ గోపాల కృష్ణ ను కలిసి అక్కడ విషయాలను పరిస్థితులను వివరించారు. పినపాక మండలంలో జరుగుతున్న జనగణన, ఇంటి గణన కార్యక్రమంలో ఆదివాసి గ్రామాలను సైతం జోడించాలని తెలిపారు. రహదారి సౌకర్యం సైతం లేకపోవడంతో వారి కష్టాలు ఏ విధంగా ఉన్నాయో అర్థం చేసుకున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ సుబ్బరాజు డి సుబ్బరాజు , స్టాటిస్టికల్ ఆఫీసర్ సిహెచ్ సతీష్, కుమారి హిమవర్ష, కుమారి హరిత, ఏ వినయ్, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో నిలిచిపోయేలా ప్రదర్శన, సభ

**ఖమ్మం, మహా:** ఖమ్మం జిల్లా చరిత్రలో నిలిచిపోయేలా డిసెంబర్ 26న సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రదర్శన, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. వందేళ్ల పోరాట చరిత్రను, సాధించిన విజయాలను నేటి తరానికి తెలియజేయడంతో పాటు పెరుగుతున్న కమ్యూనిస్టుల అవసరానికి అనుగుణంగా భవిష్యత్తు ఉద్యమ కార్యాచరణ ప్రకటించనున్నట్లు ఆయన తెలిపారు. జన సేవాదళ్ శిక్షణ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సిపిఐ ఖానాపురం హవేలీ శాఖ ఆధ్వర్యంలో లకారం ట్యాంక్బండ్పై జరుగుతున్న శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా హేమంతరావు మాట్లాడుతూ డిసెంబర్ 26న జరిగే ప్రదర్శనలో 10 వేల మంది యువ కమ్యూనిస్టులు, జన సేవాదళ్ కార్యకర్తలు కదం -తొక్కనున్నట్లు ఆయన తెలిపారు.

# టీబీ వ్యాధి పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

**పినపాక,మహా:** ప్రతిఒక్కరూ టీబీ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని డాక్టర్ దుర్గ భవాని అన్నారు. మండల పరిధిలోని పినపాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య అధికారులు ఆదేశాల మేరకు టీబీ అలెర్ట్ ఇండియా ఎన్జీఓ బట్టు వెంకటేశ్వర్లు పర్యవేక్షణలో క్షయవ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 కల్లా క్షయవ్యాధి అంతం చేయాలనే కార్యక్రమంలో భాగంగా టీబీపై ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. టీబీ రహిత సమాజం కోసం అందరూ కృషిచేయాలని కోరారు. క్షయ (టీబీ) ముఖ్యంగా ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుందన్నారు.దీనిని పల్మనరీ టీబీ అంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీబీ అలెర్ట్ ఇండియా ఎన్జీఓ బట్టు వెంకటేశ్వర్లు, సూపర్వైజర్ ప్రేమ్ కుమార్, టీవీ ఎక్స్రేరే ఆఫీసర్ సాయి కృష్ణ పాల్గొన్నారు.

# బిటిపిఎస్ సిఈపై అసత్య ప్రచార మానుకోవాలి



**పినపాక,మహా:** బిటిపిఎస్ సిఈ పై కావాలని కొంతమంది శక్తులు అసత్య ప్రచారాలు చేస్తున్నారని దీన్ని తీవ్రస్థాయిలో ఖండిస్తున్నామని కాంట్రాక్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సెక్రెటరీ రమేష్, ఉపాధ్యక్షులు సోంపల్లి శ్రీను అన్నారు. శుక్రవారం పినపాక మండలం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు సోంపల్లి శ్రీను మాట్లాడుతూ చీఫ్ ఇంజనీర్ భూక్య బిచ్చన్న మీద కొన్ని పత్రికలు రకరకాల ఆరోపణలతో కథనాలు ప్రచురిస్తున్నారని వీటిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత మూడు సంవత్సరాలుగా పలు సమస్యలపై ఆయనను చాలాసార్లు కలిసినప్పుడు తమకు ప్లాంట్ విధివిధానాలు, పనులపై ఎప్పటికప్పుడు సలహాలు సూచనలు ఇస్తూ సంబంధిత పనులు చేయించుకోవడం జరిగిందన్నారు. సీఈ బిచ్చన్న రాకముందు అనేక రకాలైన సాంకేతిక సమస్యలతో అంద వికారంగా ఉన్న భద్రాద్రి పవర్ ప్లాంట్ నేడు అధికారులతో సాంకేతిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్లాంట్ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో దుర్గాప్రసాద్, మహేందర్, శ్రీను, వెంకటేష్, రామ్మోహన్రావు, ఎస్ ప్రసాద్ రావు, నితీష్ కుమార్, వెలదండి దిలీప్ కుమార్, నవీన్, పొనగంటి మల్లయ్య, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సడన్ రైడ్స్..!

**ఖమ్మం , మహా:** వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో శుక్రవారం ఏసీబీ అధికారులు ఆకస్మిక దాడులు చేపట్టారు. కార్యాలయంలో జరుగుతున్న అవకతవకలు, అక్రమ చెలామణీలపై పలువురు చేసిన ఫిర్యాదులు ఈ దాడులకు కారణమయ్యాయి. ఏసీబీ డీజీ ఆదేశాల మేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ రమేష్ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందం దాడులను జరిపి పలు కీలక ఆధారాలను స్వాధీనం చేసుకుంది.

### సబ్ రిజిస్టర్ కార్యాలయం పై సడన్ రైట్స్.

వైరా సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై పలు ఫిర్యాదులు అందిన నేపథ్యంలో ఏసీబీ బృందం ముందుగా ఆ కార్యాలయానికి అనుసంధానంగా పనిచేస్తున్న డాక్యుమెంట్ రైటర్ల కేంద్రాలపై దాడులు ప్రారంభించింది. ప్రతి డాక్యుమెంట్ రైటర్ ఆఫీసులో రికార్డులు, డాక్యుమెంట్లు, రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన ఫైళ్లను పరిశీలించి, అనుమానాస్పద అంశాలను నమోదు చేసింది.

### డాక్యుమెంట్ రైటర్ల వద్ద తనిఖీలు

దాడుల సమయంలో ఏసీబీ సిబ్బంది డాక్యుమెంట్ రైటర్ల మొబైల్ ఫోన్లు, కార్యాలయాల్లోని పత్రాలు, సిబ్బంది వ్యక్తిగత ఫోన్లను సీజ్ చేశారు. ముఖ్యంగా నగదు బదిలీ యాప్‌లు, బ్యాంక్ లావాదేవీలకు సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అబద్ధాలు, అవకతవకలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఏసీబీ వర్గాలు సూచిస్తున్నాయి.

### సీనియర్ డాక్యుమెంట్ రైటర్ వద్ద రూ. 2.90 లక్షల స్వాధీనం

దాడుల్లో ఓ సీనియర్ డాక్యుమెంట్ రైటర్ వద్ద సుమారు రెండు లక్షల తొంభై వేల రూపాయల నగదు లభించింది. సదరు డాక్యుమెంట్ రైటర్ ఆ నగదు తనకు అప్పు ఇచ్చిన వ్యక్తికి తిరిగి ఇవ్వడానికి తీసుకువచ్చినదేనని ఏసీబీ అధికారులకు వెల్లడించినట్లు సమాచారం. నగదు మూలానికి సంబంధించిన ఆధారాలను కూడా చూపించినట్టు తెలిసింది. అయినప్పటికీ, ఏసీబీ దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతోంది.




## 17, 18 తేదీల్లో కవిత పర్యటన

**ఖమ్మం సిటీ, మహా:** ఈ నెల 17, 18 తేదీల్లో ఖమ్మం జిల్లాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పర్యటన ఉంటుందని ఆ సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి పేర్కొన్నారు. ఖమ్మంలోని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత పర్యటన వివరాలు వెల్లడించారు. ఈ నెల 16న రాత్రికి మధిరకు కవిత చేరుకుంటారని తెలిపారు. 17న మధిరలో జనంబాట ప్రారంభమై సత్తుపల్లి, వైరాలో ముగుస్తుందన్నారు. 18న ఖమ్మం, పాలేరులో ఉంటుందన్నారు. ఈ సందర్భంగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకుంటారన్నారు. 18న ఖమ్మంలో మేధావులతో, తెలంగాణ ఉద్యమ కారులతో కవిత సమావేశమవుతారని తెలిపారు. అనంతరం కళాకారులతోనూ మమేకమవుతారన్నారు. అదే సందర్భగా తన దృష్టికి వచ్చిన పలు సమస్యలను ప్రెస్‌కాన్ఫరెన్స్‌లో వివరిస్తారన్నారు. కవిత పర్యటనను విజయవంతం చేయాలని జిల్లాలోని తెలంగాణ విద్యావంతులు, ఉద్యమకారులు, మహిళలను కోరుతున్నామన్నారు.

## ఫారెస్ట్ అధికారిపై బెదిరింపులకు పాల్పడిన ఇసుక ట్రాక్టర్ డ్రైవర్

**టేకులపల్లి - మహా:** టేకులపల్లి మండలం బొమ్మనపల్లి సెక్షన్ ఫారెస్ట్ ఎఫ్బిఓ గుగులోతు దేవి తన సిబ్బందితో కలిసి కంపార్ట్మెంట్ పార్టీ బొమ్మనపల్లి రేంజ్ పరిధి గస్తీ తిరుగుతుండగా మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొండగలబోడు గ్రామ సమీపంలో పారిశ్రియా నుండి ఇసుక ట్రాక్టర్ వెళ్తుండగా పట్టుకొని ఇసుకకు సంబంధించిన అనుమతుల రసీదు అడగగా డ్రైవర్ వద్ద ఎలాంటి అనుమతి లేకుండా లేనందున ఇసుక ట్రాక్టర్ను కొత్తగూడెం ఫారెస్ట్ రేంజ్ ఆఫీసుకు తరలించమని ఫిర్యాదు ట్రాక్టర్ ఎక్కి కూర్చున్నగా సదరు ట్రాక్టర్ డ్రైవర్ ఫారెస్ట్ అధికారి చున్ని పట్టి లాగి కాళ్లు పట్టి కిందకు లాగి తన విధులకు ఆటంకం కలిగించాడని ట్రాక్టర్ తో గుద్ది చంపుతా అంటూ బెదిరించాడని బాధితురాలు టేకులపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయగా ట్రాక్టర్ డ్రైవర్ ధరావత్ గ్రామం లాలు తండా వ్యక్తిపై టేకులపల్లి ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## కానిస్టేబుల్ ధారావత్ బాలాజీ ఆత్మహత్య

**ఖమ్మం, మహా:** ఖమ్మం నగరంలోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌కు చెందిన స్పెషల్ బ్రాంచ్ వింగ్‌లో కానిస్టేబుల్‌గా పని చేస్తున్న ధారావత్ బాలాజీ (40) శుక్రవారం సాయంత్రం ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యుల ప్రకారం, కామేపల్లి మండలం బాసిక్‌నగర్ తండాకు చెందిన బాలాజీ కొంతకాలంగా ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ఆదిత్యనగర్‌లో నివసిస్తున్నాడు. మధ్యాహ్నం వేళ ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పాఠశాల నుండి వచ్చిన పిల్లలు తలుపు తెరిచే సమయంలో తండ్రిని ఉరివేసుకుని కనిపించడంతో భయంతో అరిచారు. ఆ శబ్దం విని వచ్చిన పొరుగువారు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ ముష్కరాజ్, ఎస్ఐ రాయుడు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. బాలాజీ ఆత్మహత్యకు గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు.





## కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

**ఖమ్మం, మహా:** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో సాధించిన విజయాన్ని పురస్కరించుకుని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో శుక్రవారం ఘనంగా సంబరాలు నిర్వహించారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పాల్గొని విజయోత్సాహాన్ని వ్యక్తం చేశారు. ప్రజలు చూపిన విశ్వాసం, నాయకుల కృషిని అభినందిస్తూ కాంగ్రెస్ హర్షాతిరేకాలు వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మాట్లాడిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, జూబ్లీహిల్స్ నియోజకవర్గ ప్రజలకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించడం ద్వారా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలనకు మద్దతు తెలిపారని పేర్కొన్నారు. గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## దమ్మాయిగూడెం లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**తిరుమలాయపాలెం,మహా:** మండల పరిధిలోని దమ్మాయిగూడెం గ్రామంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపుకు హర్షం వ్యక్తం చేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నం రాజశేఖర్ అధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో మద్దులపల్లి మార్కెట్ డైరెక్టర్ జడల నాగేష్ ,యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు బత్తుల రమేష్ కిసాన్, కాంగ్రెస్ నాయకులు పత్తి నాగేశ్వరరావు, పోట్ల కిరణ్ ,ఎస్ డి ఇమామ్, చీకటి శ్రీను ,ఆశీర్వాదం ,నీలమద్రి నాగేందర్, సైదా ,ఉండేటి ఉపేందర్, షేక్ నాగుల్ ,పల్లి ఉపేందర్, షేక్ నాగుల మీరా తదితరులు పాల్గొన్నారు .



## వశిష్ట విద్యా మందిర్‌లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు



**జూలూరుపాడు, మహా:** జాతీయ బాలల దినోత్సవం సందర్భంగా మండల పరిధి పడమట నర్సాపురం గ్రామంలోని వశిష్ట విద్యా మందిర్ లో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని సెల్ఫ్ గవర్నమెంట్ డే ని నిర్వహించారు. సెల్ఫ్ గవర్నమెంట్ డే లో పాఠశాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఒక్కరోజు ఉపాధ్యాయులుగా వివిధ తరగతుల పాఠ్యాంశాలను విద్యార్థులకు బోధించారు. విద్యార్థుల ప్రతిభ పాఠవాలను పాఠశాల కరస్పాండెంట్ ఎనుముల శ్రీనివాసరావు నిశితంగా పరిశీలించారు. విద్యా బోధనలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు, మంచి అలవాట్లను, ఉత్తమ లక్షణాలను అలవర్చుకొని, ఆచరించాలని సూచించారు. అదే విధంగా విద్యార్థులు పుస్తకాలలోని పాఠాలతో పాటు, జీవిత పాఠాలు కూడా నేర్చుకోవాలని అన్నారు. సమయాన్ని వృధా చేయకుండా కష్టపడి చదువుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కౌసర్, అరుణ, నిరోషా, స్వర్ణలత, జమున, రేణుక, శాంతి, రత్నకుమారి, సరస్వతి, సరిత, అనూష, దివ్య, భార్గవి, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.